ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
పశ్చిమ గోదావరి
జిల్లా వార్తలు
7
శుక్రవారం 11 అక్టోబరు 2024

భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 32.0 - కనిష్ఠం : 26.0
తణుకు : 32.0 - 26.0



గునుపూడి సోమేశ్వరస్వామి ఆలయంలో పార్వతీదేవికి దుర్గమ్మ అలంకరణ

దుర్గామాతా నమోస్తుతే

దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా దుర్గాష్టమి సందర్భంగా అమ్మవార్లు కనకదుర్గ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. జిల్లాలోని అనేక అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు. భీమవరం మావుళ్ళమ్మ, గునుపూడిలోని సోమేశ్వరస్వామి ఆలయంలో పార్వతీదేవి, భీమేశ్వర స్వామి ఆలయంలోని మహిషాసుర మర్దిని అమ్మవారిని కనకదుర్గగా అలంకరించారు. పెనుగొండలోని కన్యకాపరమేశ్వరి, పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని దుర్గామాతగా అలంకరించారు.

మద్యం దరఖాస్తుల కిక్కు



● పోటీ పడుతున్న వ్యాపారులు ● అంచనాలకు మించి దరఖాస్తులు ● నేటితో గడువు ముగింపు

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

ప్రైవేట్ మద్యం షాపుల విషయంలో అధికారుల అంచనాలకు తగ్గట్టుగా స్పందన లభించింది. చివరి రోజుల్లో వ్యాపారులు అత్యధికంగా దరఖాస్తులు వేశారు. నేతలు సైతం ఒకింత వెనక్కి తగ్గారు. జిల్లాలోని ఒక్క నియోజకవర్గంలోనే వ్యాపారులు కాస్త వెనుకంజ వేస్తున్నారు. ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే వత్తిడి వల్ల దరఖాస్తులు అంతగా రాలేదు. ఇదే విషయం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక వెళ్లింది. సొంత పెట్టుబడితో వ్యాపారం చేసే మద్యం షాపుల జోలికి వెళ్లవద్దంటూ ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చాయి. జిల్లాలో ఎమ్మెల్యేలు మద్యం షాపుల్లో వేలు పెట్టని కారణంగా కొన్ని నియోజకవర్గాల్లో భారీగా స్పందించారు. దీంతో భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు నియోజకవర్గాల్లో అత్యధికంగా దరఖాస్తులు నమోదు అయ్యాయి.

ఒకే ఒక్కడు

జిల్లాలో బార్లు, మద్యంలో ఆరితేరిన ఒక వ్యాపారి ఏకంగా 300 దరఖాస్తులు చేసుకునేందుకు డీడీలు తీశాడు. ఇప్పటే 200 దరఖాస్తులు చేశారు. భీమవరం ప్రాంతానికి చెందిన సదరు వ్యాపారి అందరి దృష్టిని ఆకర్షించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో మద్యం వ్యాపారంపై ఆసక్తి చూపుతున్నారు. సొమ్ములు పోగు చేసుకుని దరఖాస్తులుచేసుకుంటున్నారు. ఒక్కొక్క దరఖాస్తుకు రెండు లక్షలు డిపాజిట్ చెయ్యాలని ప్రభుత్వం నిబంధన విధించింది. దీనిపై సిండికేట్లు, వ్యాపారుల కన్ను పడింది. అత్యధిక దరఖాస్తులు వేసుకుని షాపులు దక్కించుకోవాలని చూస్తున్నారు.

అమ్మకాల్లో పెరుగుదల

ఇటీవల మద్యం అమ్మకాలు పెరిగాయి. ప్రభుత్వ షాపుల్లో ప్రతిరోజు గరిష్టంగా రూ.1.50 లక్షల విలువైన మద్యం అమ్ముడుపోతున్నది. నాసిరకం మద్యం వల్ల కాస్తఅమ్మకాలు తగ్గాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రైవేట్ మద్యం షాపుల్లో బ్రాండెడ్ రకాలను విక్రయించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మరో వైపు ధరలు కూడా తగ్గిస్తున్నారు. దీనివల్ల మద్యం వినియోగం పెరిగే అవకాశం ఉంది. ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకునే వరవడికి చెక్ పడనుంది. వైసీపీ హయాంలో ఆపార్టీ నాయకత్వం అండదండలతోనే ఇతర రాష్ట్రాల నుంచి మద్యం దిగుమతి చేసుకుని విక్రయించిన సందర్భాలు ఉన్నాయి. అక్రమ అమ్మకాలను అరికట్టడంలో అధికారులు తంటాలు పడాల్సి వచ్చింది. అయినా ఫలితం కనిపించలేదు. తాజాగా ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులు తగ్గిపోయాయి. స్థానిక విక్రయాలు పెరిగాయి. భవిష్యత్‌లో బ్రాండెడ్ విక్రయాలు జరిగితే అక్రమ మద్యానికి తెర పడనుంది. ఇదే అంచనాతో మద్యం వ్యాపాలు షాపులను దక్కించుకునేందుకు తహతహలాడుతున్నారు. సొమ్ములు వెదజల్లి దరఖాస్తులు వెదజల్లుతున్నారు. ప్రజాప్రతినిధుల ఆశీసులు తీసుకుంటున్నారు. మొత్తం మీద దరఖాస్తుల సంఖ్యపెరగటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

లక్కెవరికో..

అత్తిలి: రాష్ట్ర ప్రభుత్వ మద్యం పాలసీ వ్యాపారుల్లో కిక్కు పెంచింది. లాటరీలో ఒక్క మద్యం దుకాణం దక్కినా చాలనే భావనతో మద్యం టెండర్ల దరఖాస్తులకు క్యూ కడుతున్నారు. ఈ అవకాశం దక్కించుకోవడానికి రాజకీయ నాయకుల నుంచి దళారులు వరకు ఎత్తుకు పైఎత్తులు వేస్తూ లాటరీ విధానం కోసం ఎదురు చూస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు అవకాశం ఉండడంతో కొందరు ధైర్యంగా గోప్యంగా దరఖాస్తు చేశారు. ఏ దుకాణానికి ఎవరు దాఖలు చేశారనే విషయం తెలుసుకునే విధానం లేకపోవడంతో నేతలు, వ్యాపారులు ఆసక్తిగా ఇతరుల ద్వారా ఆరా తీస్తున్నారు. అయిదేళ్ళ తరువాత అమల్లోకి వచ్చిన నూతన మద్యం పాలసీ వ్యాపారుల్లో కిక్కు పెంచింది. కొందరైతే మద్యం దుకాణం ఉండడం స్టేటస్‌గా భావిస్తున్నారు.

4,495 దరఖాస్తులు

భీమవరం క్రైం, అక్టోబరు 10 : పశ్చిమ గోదావరి జిల్లాలో మద్యం దుకాణాలకు దరఖాస్తుల వేగం కొంత తగ్గింది. మొత్తం జిల్లాలో 175 దుకాణాలకు గాను ఇప్పటికి 4495 దరఖాస్తులు అందాయి. సుమారు రూ.90 కోట్ల ఆదాయం వచ్చినట్లుగా అధికారులు వెల్లడించారు. అయితే గురువారం అష్టమి కారణంగా దరఖాస్తుదారులు కొంత వెనక్కి తగ్గారని భావన వెల్లడవుతున్నది. ఏలూరు జిల్లాలో 144 మద్యం షాపులకు 4275 దరఖాస్తులు వచ్చాయి.

నేటితో గడువు ముగింపు

మద్యం దరఖాస్తులకు శుక్రవారంతో గడువు ముగియనుంది. చివరి రోజు భారీగా దరఖాస్తులు వస్తాయని ఆశిస్తున్నారు. ఇప్పటికే అధికారులు అను కున్న అంచనాలకు దరఖాస్తులు మించిపోయాయి. ఏలూరు, పశ్చిమ నుంచి అధిక ఆదాయం లభించింది.



భీమవరంలో నిత్యావసర సరుకులు అందిస్తున్న కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే రామాంజనేయులు

అధిక ధరల నియంత్రణకు
చౌక దుకాణాల ఏర్పాటు

భీమవరంటౌన్, అక్టోబరు 10 :బహిరంగ మార్కెట్లో నిత్యావసర ధరలు మండిపోతున్న నేపథ్యంలో గురువారం భీమవరంలోని ఫ్లైఓవర్ వద్ద మునిసిపల్ కాంప్లెక్స్‌లో ప్రభుత్వ చౌక ధరల దుకాణం ప్రారంభమైంది. టమాటా, వంట నూనెలు, ఉల్లిపాయల అమ్మకాలకు ఏర్పాటు చేసిన కౌంటర్‌ను కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీ ధరలకు జిల్లాలోని రైతు బజార్ల ద్వారా నిత్యావసర వస్తువుల అమ్మకాలను ప్రారంభించినట్లు తెలిపారు. కిలో టమాట రూ.50, ఉల్లిపాయలు కర్నూల్ రకం కిలో రూ.32, మహారాష్ట్ర రకం కిలో రూ.47, పామాయిల్ 800 గ్రాములు ప్యాకెట్ రూ.119, సన్‌ఫ్లవర్ 910గ్రాములు ప్యాకెట్ రూ.127 చొప్పున అమ్మకాలు చేస్తున్నట్లు వివరించారు. వినియోగదారులు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు తీసుకువచ్చి ఒక్కొక్క కిలో చొప్పున నిర్ణీత ధర చెల్లించి పొంద వచ్చునని తెలిపారు.

పల్లెలకు.. ఏం చేశారు..?

● వైసీపీ హయాంలో గ్రామాలపై నిర్లక్ష్యం ● రహదారులు ఛిద్రం ● తాగునీరు కొనుక్కోవలసిందే.. ● అక్కరకు రాని ప్రభుత్వ భవనాలు ● అందని ఆర్థిక సంఘం నిధులు



కొత్తపూసలమర్రులో ఫిల్టర్ బెడ్‌కు మరమ్మతులు చేయకపోవడంతో పసరు పట్టిన నీరు

భీమవరం ఎడ్యుకేషన్, అక్టోబరు 10 : పల్లెలను వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం చేయడంతో పదేళ్ళ వెనక్కు వెళ్ళాయి. అక్కరకు రాని భవనాలు కట్టించి అత్యవసరమైన పనులు నిలిపివేసింది. దీనితో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయి. గ్రామాల్లో సమస్యలు తాండవిస్తున్నాయి. వర్షాకాలంలో రహదారుల బురదమయంగా తయారయ్యాయి. మురుగునీరు నిల్వలతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. తాగునీటికొచ్చేసరికి స్వచ్ఛత కరువైన నీరుగా మారింది. కూటమి ప్రభుత్వమైనా గ్రామాలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సచివాలయాలకు ఎన్‌ఆర్‌జీఏస్ నిధుల మళ్ళింపు

గ్రామాలలో గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టి సచివాలయ భవనాలు ఏర్పాటు పైనే దృష్టి పెట్టింది. 409 గ్రామాలలో 403 సచివాలయ భవనాల నిర్మాణానికి ఎన్‌ఆర్‌జీఏస్ నిధులు రూ.150 కోట్లుపైగా ఖర్చుపెట్టింది. పంచాయతీ భవనాలు ఉన్నా వాటిని మరుగున పెట్టి నూతన భవనాలు నిర్మించింది. చివరికి గ్రామాల్లో రహదారులు వేయకపోవడంతో అస్తవ్యస్తంగా మారియి. ఇప్పుడు ఆ రహదారులపై వర్షపునీరు నిలిచి వాటిపై ప్రయాణం నరకంగా మారింది.

సాగులేని గ్రామాల్లో ఆర్‌బీకేలు

అనేక గ్రామాల్లో పశువులు లేని చోట సచివాలయ వెటర్నరీ అధికారి, వ్యవసాయం లేనిచోట ఆర్‌బీకే కేంద్రాలు ఏర్పాటు చేశారు. దీంతో అవసరం లేని సిబ్బందిని గ్రామాలలో అందుబాటులో ఉంచారు. 4200 మంది సచివాలయ సిబ్బందికి జీతాలు నిమిత్తం నెలకు రూ.14 కోట్లకు పైగా ఖర్చు పెట్టారు. అయితే రైతులకు కావాల్సిన నిధులు కాని సబ్సిడీ సహకారం ఆక్వా, వ్యవసాయ, పశువులు ఇలా వేటికి అందించలేదు. సాగులకు ప్రోత్సాహం లేకపోవడంతో రైతుల్లో నిరుత్సాహమే మిగిలింది.

తాగునీరు కొనుక్కోవాల్సిందే..

అనేక గ్రామాల్లో ఐదేళ్ళగా మంచినీటి పథకాలపై దృష్టి పెట్టకపోవడంతో స్వచ్ఛతలేని నీరు అందించే వాటిగా అవి మారాయి. ప్రతీ గ్రామంలోను మంచినీటి ఇబ్బందులే. 15వ ఆర్థిక సంఘం నిధులు అందుబాటులో లేకుండా చేయడం వలన ఫిల్టర్ బెడ్‌లు మరమ్మతులు చేయించలేకపోయారు. ప్రజలు కొనుగోలు నీటిపై ఆధారపడ్డారు.

రహదారులు, డ్రెయిన్లు ఛిద్రం

గ్రామాలలో రహదారుల అభివృద్ధి కుంటుపడింది. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు ఇతర వాటికి ఉపయోగించడంతో ఐదేళ్లలో కొన్ని గ్రామాలలో ఒక్క రహదారి కూడా సీసీ రహదారిగా మారలేదు. 15వ ఆర్థిక సంఘం నిధులైనా ఏడాదికి రూ.10 లక్షలు వస్తాయనుకున్నా పాలక వర్గానికి అవి అందుబాటులో లేకుండా చేయడంతో వాటితోను రహదారి వేయలేకపోయారు. దీనితో రహదారులు, డ్రెయిన్లు ఛిద్రంగా మారాయి. వీటిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



భీమవరం మండలం దెయ్యాలతిప్పలో సుమారు రెండు వేల జనాభా ఉన్నది. గ్రామంలో సచివాలయం భవనం, రైతు భరోసా భవనం మరోశాఖకు చెందిన భవనాలను ఎంతో పెద్దగా నిర్మించారు. లక్షల రూపాయలు భవనాలకు పెట్టారు. రహదారుల ఏర్పాటుపై దృష్టి పెట్టలేదు. వర్షం వస్తే రోడ్లపై నడవలేని దుస్థితి ఏర్పడింది. మురుగునీరు రోడ్డుపైకి వచ్చి చేరుతున్నది. తాగునీటి సమస్య అధికంగా ఉన్నది.



మునిసిపాలిటీల్లో ఈ-ఆఫీస్

ఇక అన్ని ఫైల్స్ ఈ-ఆఫీస్ ద్వారానే చేయాలని ఆదేశాలు ● వచ్చే నెల 30 వరకు గడువు

భీమవరం టౌన్, అక్టోబరు 10 : వైసీపీ ప్రభుత్వం మునిసిపాలిటీల్లో తూతూ మంత్రంగా అమలు జరిగిన ఈ-ఆఫీస్ విధానాన్ని కూటమి ప్రభుత్వం మరలా పూర్తి స్థాయిలో అమలుకు చర్యలు తీసుకుంటున్నది. ఈ విధానం అమలుకు వచ్చే నెల 15లోగా సిద్ధం చేసుకోవాలని, 30వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో అమలు చేయాలని పురపాలకశాఖ డైరెక్టర్ (డీఎంఏ) నుంచి ఆదేశాలు మునిసిపాలిటీలకు అందాయి. దీంతో ఈ- ఆఫీస్‌ను పటిష్టంగా అమలుకు చర్యలు తీసుకుంటున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేశారు. 2019 నుంచి వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ విధానాన్ని అమలు చేస్తున్నా అంతగా ప్రాధాన్యత ఇవ్వలేదు. ఏదో మొక్కుబడిగా సాగింది. దీనితో పనుల్లో పారదర్శకత లేకుండాపోయింది. జవాబుదారితనం కూడా తగ్గింది. ఇప్పుడు మరలా పటిష్టంగా అన్ని ఫైల్స్ ఈ-ఆఫీస్ విధానంలోనే అమలు చెయ్యాలని డీఎంఏ స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ఒక్క అర్జంట్ ఫైల్‌ను మాత్రమే మాన్యువల్‌గా నిర్వహించుకునే వెసులుబాటును కల్పించింది. మిగతా ఫైల్స్ ఈ-ఆఫీస్‌లోనే ఉండాలని ఆదేశాలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం పక్కన పెట్టేసిన వ్యవస్థలను తిరిగి గాడిన పెట్టే పనిలో పడింది. అందులో ఈ-ఆఫీస్ విధానం ఒకటి. ఇటీవల డీఎంఏ నుంచి ఈ విధానాన్ని అములు చెయ్యాలని ఆదేశాలు రావటంతో మళ్ళీ ఈ- ఆఫీస్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలుకు శ్రీకారంచుట్టుననున్నారు. జిల్లాలోని భీమవరం, తణుకు, తాడేపల్లి గూడెం, పాలకొల్లు, నరసాపురం మునిసిపాలిటీల్లో కమిషనర్లు ఇప్పటికే అమలుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇక నుంచి ఫైల్స్‌ను ఈ విధానంలోనే అన్నిశాఖలు అమలు చెయ్యనున్నాయి. ప్రస్తుతం మునిసిపాలిటీల్లో బదిలీలు జరిగి కొత్త ఉద్యోగులు బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఈ విధానంపై కసరత్తు చేస్తున్నారు. గతంకు సంబంధించిన ఫైల్ ఏ విధంగా నడిచాయి. ఈ ఫైల్ విధానంలో నడిపారా లేదా అనే దానిపై ఆరా తీసుకుంటున్నారు. లోటుపాట్లను వెలికి తీస్తున్నారు. ముఖ్యంగా ఫైళ్ళలో జాప్యం నివారించడానికి కొత్త విధానం దోహదపడుతుందని అంటున్నారు. మునిసిపాలిటీల అనంతరం మిగతా ప్రాంతాలకు కూడా ఈ-ఆఫీస్‌ను పరిచయం చేసే కార్యక్రమం కూడా ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు.

ఈ-ఫైల్‌తో పారదర్శకం

ఈ- ఫైల్ విధానం వల్ల పారదర్శకంగా ఉంటుంది. ఫైల్ ఎక్కడ ఆగిపోయిందో తెలుసుకునే వీలు ఉంటుంది. ఉద్యోగుల్లో జవాబు దారీ తనం పెరుగుతుంది. ఫైల్స్ విషయాన్ని ఉన్నతాధికారులు కూడా చూసుకునే అవకాశం ఉందని అంటున్నారు. పరిపాలన సమర్థవంతంగా సాగుతుందని, పెండింగ్ అనేది ఉండదని అంటున్నారు. పనిసులభతరంగా సాగుతుందని అంటున్నారు. అందువల్లే కూటమి ప్రభుత్వం ఈ-ఆఫీస్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని అంటున్నారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో మునిసిపాలిటీల్లో ఉద్యోగులు కూడా ఈ-ఆఫీస్‌పై త్వరితగతిన అవగాహన పెంచుకునే పనిలో పడ్డారు.

ఐదు శాఖల్లో కీలకం

మునిసిపాలిటీల్లో పారిపాలన, టౌన్‌ప్లానింగ్, పారిశుధ్యం, ఇంజనీరింగ్, అకౌంట్స్, రెవెన్యూ విభాగాలకు సంబంధించి ఫైల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటికి సంబంధించి ఫైల్స్ ఈ-ఆఫీస్ ద్వారానే అమలు చెయ్యవలసి ఉంది. కేంద్ర ప్రభుత్వం గతంలోనే అమలుకు చర్యలు తీసకున్నది. దీంతో ఈ విధానం అమలు సాగుతోంది. అయితే గత ప్రభుత్వం కూడా ఈ విధానాన్ని కొనసాగిస్తున్నా, పూర్తిగా అమలు చెయ్యలేదనే ఆరోపణలు ఉన్నాయి.

స్టాంపుల కొరత

ఇబ్బందులు పడుతున్న కక్షిదారులు



ఆచంట, అక్టోబరు 10: గత ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్‌కు సంబంధించి పాత స్టాంపుల స్థానంలో ఈ-స్టాంప్‌లను తీసుకువచ్చింది. ఈ స్టాంపులు చూసి అనేక మంది కక్షిదారులు స్టాంపుల నాణ్యత సరిగ్గా లేదని అప్పట్లోనే వ్యతిరేకించారు. అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం ఈ స్టాంపులనే కొనసాగించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మరలా పాత స్టాంపులను ముద్రించి అందుబాటులోకి తీసుకువస్తామని ఈ స్టాంపులను రద్దు చేస్తామని ఇప్పటికే చెప్పడం జరిగింది. ప్రస్తుతానికి ఇంకా పాత స్టాంపులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి రాలేదు. ఇంకా ఈ- స్టాంపులు ద్వారానే రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయి. అయితే ఆచంటలో పది రోజుల నుంచి ఈ-స్టాంపులు కూడా అందుబాటులో లేవు. దీని కారణంగా రిజిస్ట్రేషన్ చేసేందుకు కక్షిదారులు ఈ-స్టాంపులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. పోడూరు, పెనుగొండ వంటి ప్రాంతాలకు వెళ్ళి ఈ-స్టాంప్‌లను కొనుగోలు చేసుకుని తెచ్చుకుంటున్నారు. దీని కారణంగా అనేక మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి పాత స్టాంపులు వచ్చే వరకు ఈ-స్టాంపులు అందుబాటులో ఉంచాలని పలువురు కోరుతున్నారు.

ధరల తగ్గింపునకు ప్రభుత్వం చర్యలు

ఆకివీడు, అక్టోబరు 10 :సామాన్యులకు నిత్యావసర సరుకులను తక్కువ ధరలకు అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు అన్నారు. అయి-భీమవరం టర్నింగ్ సమీపంలోని స్థానిక గాయత్రి కళాశాల ఎదురుగా ఏర్పాటు చేసిన రైతు బజారును గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతుబజారులో పామాయి ల్, కంది పప్పు, కూరగాయలు ఉల్లిపాయలు, టమాటాలు తదితర సరుకులు తక్కువ ధరలకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో డీఎస్‌వో సరోజనమ్మ, సివిల్ సప్లయి డీఎం శివరామ ప్రసాద్, తహసీల్దార్ నందూరి వెంకటేశ్వరరావు, డీటీ ఎం.మహేష్, రేషన్ డీలర్లు, టీడీపీ మండల-పట్టణ అధ్యక్షులు మోటుపల్లి రామవర ప్రసాద్, బొల్లా వెంకట్రావు, టీడీపీ నాయకుడు గొట్టుముక్కల వెంకట సత్యనారాయణరాజు, బచ్చు సరళాకుమారి తదితరులు ఉన్నారు.

పట్టణాభివృద్ధి ప్రజలందరూ సహకరించాలి

నగర పంచాయతీ అభివృద్ధికి ప్రజానీకం సహకరిస్తే సుందరవందనంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణరాజు అన్నారు. గురువారం స్థానిక దొరగారి చెరువు, అయి-భీమవరం రోడ్ కూడలి, ఏఎంసీ కార్యాలయం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఏపీ అర్బన్ బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనరీ కార్పొరేషన్ నిధులతో దొరగారి చెరువు చుట్టూ వాకింక్ ట్రాక్ తదితర చర్యలు చేపట్టామన్నారు. చెరువు చుట్టూ ఉన్న టాక్సీస్టాండ్ పాకలు తొలగించాలన్నారు. అయి-భీమవరం రోడ్ కూడలిలో సర్కిల్ ఏర్పాటు చేస్తే కొంతమేర ట్రాఫిక్ నియంత్రించవచ్చన్నారు.



ఆకివీడు రైతు బజారులో కొనుగోలుదారులకు ఆయిల్ ప్యాకెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు

గ్రంథాలయాలంటే ఇష్టం

▸▸ జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి

పాలకోడేరు, అక్టోబరు 10: గ్రంథాలయాలు అంటే తనకెంతో ఇష్టమని గ్రంథాలయాల్లో పుస్తకాలను ప్రతీ ఒక్కరూ చదువుకుని విజ్ఞానాన్ని పెంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. కుముదవల్లి గ్రామంలో పురాతన గ్రంథాలయమైన వీరేశలింగం గ్రంథాలయాన్ని గురువారం ఆయన పరిశీలించారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తన వద్ద ఉన్న పుస్తకాలతో పాటు తన స్నేహితుల వద్ద ఉన్న పుస్తకాలను సేకరించి గ్రంథాలయానికి అందిస్తామన్నారు. తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో వీరమల్లు రెడ్డియ్య, టీడీపీ నాయకులు శ్రీకృష్ణవర్మ, సాగి మధు, తదితరులు ఉన్నారు.



కుముదవల్లిలో గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

▸▸ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరికుమార్‌రాజు

గణపవరం, అక్టోబరు 10: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పని చేసి పార్టీకి పూర్వపు వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాతపాటి హరికుమార్‌రాజు అన్నారు. పిప్పర పార్టీ కార్యాలయంలో గురువారం ముఖ్య నాయకులతో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా ఆదేశాల మేరకు త్వరలోనే నియోజకవర్గ సమన్వయ కర్తలను నియమిస్తామన్నారు. కష్టకాలం నుంచి పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తలతో పదవులు ఎవరికి కేటాయించాలో చర్చించి ఆ పేర్లను అధిస్టానం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు

భీమవరం అర్బన్, అక్టోబరు 10: టాటా సన్స్ గ్రూప్ ఛైర్మన్ రతన్ టాటా మరణం భారతదేశంతో పాటు ప్రపంచ పారిశ్రామిక రంగానికి తీరని లోటు అని టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. గురువారం రతన్ టాటా మృతికి సంతాపం ప్రకటించారు. భీమవరం మోటారు వర్కర్స్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. తొలుత రత్ టాటా చిత్రపటనికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మారిశెట్టి రాంప్రసాద్, విజ్ఞావేదిక కన్వీనర్ అల్లు శ్రీనివాస్, పామర్తి రాము, నాగరాజు పాల్గొన్నారు.



రతన్ టాటా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అంజిబాబు

• భీమవరంటౌన్ : పద్మవిభూషణ్ రతన్ టాటా మరణంతో భారత్ విలువ కట్టలేని రత్నాన్ని కోల్పోయిందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పారిశ్రామికవేత్త రతన్ టాటా మృతిపై సంతాపం తెలుపుతూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు, విజ్జురోతి రాఘవులు, ఆకుల కృష్ణ, సూర్య, రెడ్డి సత్తిబాబు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికులతో పనులు చేయిస్తే జరిమానా, జైలు

ఆకివీడు, అక్టోబరు 10 : బాల కార్మికులతో పనులు చేయించుకుంటే చట్టప్రకారం సుమారు రూ.50వేలు, ఆరు నెలలు జైలుశిక్ష పడే అవకాశం ఉంటుందని లేబర్ ఆ ఫీసర్ ఎం.కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణ పరిధిలో లేబర్ ఆఫీసర్, పోలీసులు, విద్యాశాఖ, ఎన్జీవో క్రాఫ్ అధికారులు కలిసి హోటల్స్, రెస్టారెంట్లు, మెకాని క్ షాపులు, దుకాణాల్లో తనిఖీలు చేసి మాట్లాడారు. యువతను పనుల్లో పెట్టుకోవాలంటే పదో తరగతి సర్టిఫికెట్, వయస్సు సర్టిఫికెట్ ఆధారంగానే ఉద్యోగంలో పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీసులు, విద్యాశాఖ విక్రమ్ ఉన్నారు.

మావుళ్ళమ్మకు బంగారం బహూకరణ

భీమవరంటౌన్, అక్టోబరు 10 : మావుళ్ళమ్మ అమమ్మవారికి ఈలంపూడికి చెందిన అల్లూరి రవి కుమార్ రాజు 16 గ్రాముల బంగారాన్ని బహూకరించారు. గురువారం ఆలయానికి వచ్చిన దాతలు అమ్మవారిని దర్శించుకోగా ఆలయ ప్రధానార్చకుడు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు చేసి ఆశీర్వచనాలు అందించారు. దేవస్థానం తరఫున ప్రసాదాన్ని, శేష వస్త్రాన్ని, అమ్మవారి చిత్రపటాన్ని ఆలయ ఈవో నగేష్ అందించారు.



మావుళ్ళమ్మకు బంగారం అందిస్తున్న భక్తులు

పోస్టల్ కార్యాలయాల్లో మొక్కలు పెంచుతాం

భీమవరంటౌన్, అక్టోబరు 10 : మొక్కలు నాటి పెంచడం ఇళ్ల, తోటల్లోనూ కాకుండా తపాల శాఖ కార్యాలయాల్లో సమృద్ధిగా పెంచేందుకు ప్రణాళిక చేశామని భీమవరం డివిజనల్ పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అల్లు సురేష్ తెలిపారు. శ్రీవిజ్ఞానవేదిక, తపాల శాఖ ఆధ్వర్యంలో భీమవరం పోస్టల్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాన్ని ఆశ్రయించి వచ్చేవారికి మనం పెంచిన మొక్కలు పెద్దవై నీడనిస్తాయన్నారు. హెడ్ పోస్టు మాస్టర్ పి.రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను పెంచాలన్నారు. నిర్వాహకుడు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కనైనా నాటాలన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ భీమవరం వారి సౌజన్యంతో పూల మొక్కలను తపాల శాఖ కార్యాలయంలో నాటామన్నారు. రెడ్ క్రాస్ ఛైర్మన్ రామబద్రిరాజు, మల్లేశ్వరరావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎంవి రమణ, ఉండపల్లి రమేష్ నాయుడు, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశాన వాటిక స్థలం ఆక్రమించలేదు

పాలకోడేరు, అక్టోబరు 10: ప్రతీ మతానికి, కులానికి శ్మశానం అవసరం. అందుకే అధికారులకు తెలిపిన తరువాతే శ్మశానాన్ని ఏర్పాటు చేసుకున్నామని, ఎవరి భూమి అక్రమించుకోలేదని ముస్లిం పెద్దలు షేక్ పాపాసాహెబ్, షేక్ అబ్దుల్లా, షేక్ హుస్సేన్, లాల్ సాహెబ్, మస్తాన్‌వలి అన్నారు. గరగపర్రులో ఆర్‌అండ్‌బీ రహదారిని చేర్చి ఉన్న శ్మశానవాటిక అటు దళితులకు ఇటు ముస్లింలకు మధ్య కొన్నిరోజులుగా వివాదస్పదంగా తయారైంది. ముస్లిం పెద్దలు మాట్లాడుతూ శ్మశాన వాటికలో ఉన్న స్థలాన్ని అక్రమించుకున్నామని చెప్పడంలో వాస్తవం లేదని, మసీదులోకి ముస్లిం మహిళలు రాకూడదనే నిబంధనతో తాము ఆర్‌అండ్‌బీ రహదారిని చేర్చి తమ సంఘం కొంత భూమిని కొనుగోలు చేసి మహిళల ప్రార్థన అవసరాల కోసం వాడుకుంటున్నామన్నారు.

జై దుర్గామాత

- ఎనిమిదో రోజు కొనసాగిన శరన్నవరాత్రి ఉత్సవాలు
- భక్తులతో ఆలయాలు కిటకిట


కనకదుర్గ అలంకరణలో మావుళ్ళమ్మ ఉత్సవమూర్తి


కాళ్ళకూరు వెంకన్న ఆలయంలో గాయత్రిదేవి అలంకరణ


పిప్పరలో కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు

భీమవరంటౌన్, అక్టోబరు 10 : దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో ఎనిమిదో రోజు గురువారం భీమవరం పట్టణంలో అమ్మవార్లు దుర్గాష్టమి సందర్భంగా కనకదుర్గగా భక్తులకు దర్శనమిచ్చారు. భీమవరం శ్రీమావుళ్ళమ్మను కనకదుర్గగా అలంకరణ చేశారు. ఆలయ ఈవో బుద్ధా మహాలక్ష్మి నగేష్ పర్యవేక్షణలో అర్చకులు కుంకుమార్చన నిర్వహించారు. పంచారామక్షేత్రమైన గునుపూడి సోమేశ్వరస్వామి ఆలయంలోని పార్వతీ అమ్మవారిని కనకదుర్గగా, భీమేశ్వరస్వామి ఆలయంలో మహిషాసుర మర్ధిని అమ్మవారిని కనకదుర్గగా, గునుపూడిలోని ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ అమ్మవార్లను కనకదుర్గగా అలంకరణ చేశారు. నాచువారి సెంటర్‌లోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని ఒంటెద్దు బళ్ళ సంఘం ఆధ్వర్యంలో వనదుర్గగా, పంచారామక్షేత్రమైన గునుపూడి ఉమా సోమేశ్వర జనార్ధన స్వామి దేవస్థానంలోని అన్నపూర్ణ అమ్మవారిని వన దుర్గగా అలంకరణ చేశారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహిళలచే సామూహిక కుంకుమ పూజలు సందర్భంగా హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో 108 మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజలు చేశారు.

కాళ్ళ/ఉండి/ఆకివీడు : కాళ్ల మండలం కాళ్ళకూరు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో గాయత్రిదేవి అమ్మవారిగా శ్రీలక్ష్మి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఏలూరు జిల్లా తాడినాడ వాస్తవ్యులు కుమండూరి రవీంద్రనాథ్, మధులిక దంపతులచే అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఉండి మండలం ఉండి రాజులపేటలో కనకదుర్గమ్మకు ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణంరాజు సతీమణి రమాదేవి గురువారం పూజలు జరిపారు. ఉండి సంతమార్కెట్‌లో వున్న కనకదుర్గమ్మ ఆలయ 75వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణరాజు సతీమణి రమాదేవి, మహిళలతో కలిసి పూజలు నిర్వహించారు. ఆకివీడు పట్టనంలోని పెద్దింట్లమ్మ దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.

- గణపవరం : గణపవరం పిప్పర కనకదుర్గమ్మను ఆలయంలో అమ్మవారిని గురువారం ఎమ్మెల్యే ధర్మరాజు దర్శించుకున్నారు. ధర్మరాజుకు కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాన్ని బహూకరించారు. ఇందుకూరి రామకృష్ణంరాజు, అద్దేపల్లి వాసురాజు, యాళ్ళ సుబ్బారావు,తోట శ్రీనివాసరావు, కొలనువాడ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.


భీమవరం నాచువారి సెంటర్‌లో నవదుర్గ అలంకరణ


మావుళ్లమ్మను దర్శించుకుంటున్న కలెక్టర్ నాగరాణి

మావుళ్లమ్మకు కలెక్టర్ పూజలు

భీమవరంటౌన్, అక్టోబరు 10 : దుర్గాదేవి అలంకరణలో ఉన్న మావుళ్లమ్మను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మేళతాళాలతో, మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ ఈవో నగేష్, ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జునశర్మ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకోగా పూజలు చేసి ఆశీర్వచనాలు అందించారు. దేవస్థానం తరపున ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ సుఖ, సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నన్నట్టు తెలిపారు. రిటైర్డ్ జేసీ పి.వెంకటరామిరెడ్డి దంపతులు మావుళ్లమ్మ వారిని దర్శించుకుని వేద పండితులచే ఆశీర్వచనాలు పొందారు. పంచారామ క్షేత్రమైన గునుపూడి సోమేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేయించుకున్నారు. దేవస్థానం తరపున ఈవో రామకృష్ణంరాజు శేషవస్త్రాన్ని, ప్రసాదాన్ని అందించారు.

16 లోపు అభ్యంతరాలు తెలపాలి

ఆకివీడు, అక్టోబరు 10 : రైతులందరూ రైతు సేవా కేంద్రాలను సందర్శించి ఈనెల 16లోపు అభ్యంతరాలు ఉంటే తెలపాలని వ్యవసాయశాఖ ఏడీ శ్రీనివాసరావు, ఏవో ప్రియాంక అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద రైతు సేవా కేంద్రంలో రైతులతో కలిసి ఈ-పంట డ్రాఫ్ట్ జాబితా ఏర్పాటు చేసి మాట్లాడారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద ఈ-పంట డ్రాఫ్ట్ జాబితాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో రైతులు ఉన్నారు.


మాట్లాడుతున్న శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిక సమితి సభ్యులు

14న ఉచిత కంటి వైద్య శిబిరం

భీమవరం అర్బన్, అక్టోబరు 10 : ఉచిత కంటి వైద్య శిబిరం ఈనెల 14న భీమవరంలోని శ్రీ కృష్ణదేవరాయ సాంస్కృతిక కేంద్రంలో నిర్వహిస్తున్నమని శ్రీకృష్ణదేవరాయ సమితి అధ్యక్ష కార్యదర్శులు కాగిత వీర మహంకాళరావు, మెంటే పార్థసారథి తెలిపారు. గురువారం సమితి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. సమితి ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్ళుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మాక్సివిజన్ వారి సౌజన్యంతో ఈ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఆపరేషన్‌లు, ఉచితంగా మందులు, కళ్ళజోళ్ళు అందిస్తామన్నారు. సంఘ సేవకులు చెరుకువాడ రంగ సాయి, సమితి సభ్యులు బండి సురేష్, నల్లం వీర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబాకు ఎమ్మెల్యే పూజలు

కాళ్ళ, అక్టోబరు 10 : సాయిబాబా ఆశీస్సులతో నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ఉండాలని ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు అన్నారు. సీసలి షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు తోట హరిబాబు, ఫణి బాబు మొక్కు చెల్లింపులో భాగంగా పటిక బెల్లంతో తులాభారం నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు జీవీ నాగేశ్వర రావు, వీరవల్లి శ్రీనివాసరావు, వాస్కూరి శ్రీనివాసరావు, తోట హరిబాబు, బూడి వెంకటపరాలు, మంతెన సుబ్బరాజు, డొక్కు సోమేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ



తణుకు, అక్టోబరు10 : పట్టణంలోని జాతీయ రహదారిని ఆనుకున్న ఉన్న శ్రీధర్మశాస్త్ర పంచాయతన అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం రాత్రి గురుస్వామి చలపతి స్వామి ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. నిత్య పూజారి సత్యనారాయణ స్వామివారికి విశేష అలంకరణలు చేశారు. ఈ నెల ఆరు నుంచి డిసెంబరు 10 వరకు ప్రతి బుధవారం పడిపూజ నిర్వహిస్తామని గురుస్వామి తెలిపారు.

అమ్మవారిని దర్శించుకున్న బొబ్బి



పెంటపాడు, అక్టోబరు 10 : ప్రత్తిపాడు కనకదుర్గమ్మను టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకుడు కె.శివసత్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. ఏర్పాట్లను ఈవో యాళ్ళ శ్రీధర్ పర్యవేక్షించారు.

పెదకృష్ణంరాజు సేవలు అభినందనీయం



వాటర్ ట్యాంకును ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి

పెంటపాడు, అక్టోబరు 10 : పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న వెంకటరమణా సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కొలనువాడ పెదకృష్ణంరాజు సేవలు అభినందనీయమని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్తిపాడుకి పెదకృష్ణంరాజు ఉచింతంగా అందజేసిన వాటర్ ట్యాంకును గురువారం జేసీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆస్పత్రిలో నూతనంగా ప్రారంభించిన ఉచిత సంతాన సాఫల్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వైద్య సేవలను పరిశీలించారు. రాజానగరం జీఎస్ఎల్ ఆస్పత్రి చైర్మన్ గన్ని భాస్కరరావు, చెరుకూరి జగత్ సోమశేఖర్, పాలిచర్ల ప్రసాద్, మట్టా రాంబాబు, పాలూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



రెండో రోజు శిక్షణలో పాల్గొన్న వార్డు సభ్యులు

అత్తిలి, అక్టోబరు 10 : గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో పంచాయతీ సభ్యులు భాగస్వాములు కావాలని ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి మండల పరిషత్ కార్యాయలంలో పంచాయతీ ప్రజాప్రతినిధులకు రెండు రోజులపాటు గ్రామాభివృద్ధి ప్రణాలికపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ముగింపులో పాల్గొన్నారు. రెండు రోజులలో పంచాయతీ సమావేశాలు, పారిశుధ్యం, సొంత వనరులు, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, భవనాల నిర్మాణ అనుమతులు, సంక్షేమ పథకాలు, పంచాయతీ ఆస్తుల పరిరక్షణ, న్యాయ అక్షరాస్యత తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో శామ్యూల్ తెలిపారు. విస్తరణాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శిక్షణలో పంచాయతీ సభ్యులు అంతంత మాత్రంగానే పాల్గొన్నారు.

మోడల్ నియోజకవర్గంగా తాడేపల్లిగూడెం



నిత్యావసర సరుకులు అందజేస్తున్న జేసీ

తాడేపల్లిగూడెం రూరల్, అక్టోబరు 9: రాష్ట్రంలోనే తాడేపల్లిగూడెంను మోడల్ నియోజకవర్గంగా నిలుపుతామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెంలోని చాంబర్ కార్యాలయంలో తక్కువ ధరకే నిత్యావసర వస్తువుల పంపిణీ కౌంటర్‌ను గురువారం ఆయన జేసీ రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం పట్టణంలో మధ్యలో నిలిచిపోయిన స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం, క్రికెట్ గ్రౌండ్ కోసం కేటాయించిన ప్రాంతాన్ని, నల్లజర్ల రోడ్డులోని వీఆర్‌గూడెం ప్రాంతంలో ఎయిర్‌పోర్టు కోసం ప్రతిపాదిస్తున్న స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే వాటన్నింటిని పూర్తిచేసి జిల్లాకే తాడేపల్లిగూడెం తలమానికంగా మారుస్తామన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి, బీజేపీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, ఆర్డీవో భవాని శంకరి, అధికారులు పాల్గొన్నారు.

రతన్ టాటా మృతికి సంతాపం

తణుకు, అక్టోబరు10 : రతన్ టాటా మృతి తీరని లోటని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ గురువారం ఒక ప్రకటన అన్నారు. టాటా గ్రూపు సంస్థలను కార్పొరేట్ స్థాయిలో విస్తరించారన్నారు. వ్యాపారమే గాక సామాజిక వేత్తగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసేవారని కొనియాడారు. ఆయన మృతి తీరని లోటని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.

మహిళా మార్ట్ ద్వారా ఆదాయం పెంచాలి

తణుకు, అక్టోబరు 10 : మహిళా మార్ట్ ద్వారా ఆదాయం పెంచేలా కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. వేల్పూరులోని పంచాయితీ వద్ద ఉన్న మహిళా మార్ట్‌ను గురువారం ఆయన పరిశీలించారు. మహిళా మార్ట్‌లో కొనే వస్తువులు ఏలా ఉన్నాయని వినియోగదారుల నుంచి జేసీ తెలుసుకున్నారు. నాణ్యతతోపాటు ధరలు కూడా తక్కువ ఉన్నాయని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే అమ్మకాలు, ఆదాయం, ఖర్చుల వివరాలను మార్ట్ నిర్వాహకుల నుంచి తెలుసుకున్నారు. తహసీల్దార్ డీవీఎస్ఎస్ అశోక్‌వర్మ, ఏపీఎం రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగన్మాత నమో నమః





అత్తిలిలో విజయచాముండేశ్వరిదేవిగా, పెంటపాడు విశ్వదుర్గేశ్వరి ఆలయంలో హరితా దేవిగా అవతారం



దుర్గాదేవిగా మండపాక యల్లారమ్మ



దువ్వలో రూ.70 లక్షలతో అమ్మవారిని అలంకరణ

తణుకు, అక్టోబరు 10 : దువ్వ గ్రామంలోని కొత్త బస్టాండ్‌లో వేంచేసిన కనక దుర్గమ్మ పీఠంలోని అమ్మవారిని రూ.70 లక్షలతో అలంకరించారు. మండపాక యల్లారమ్మ, దువ్వ దానేశ్వరి, తణుకు వాసవీ మాత అమ్మవారులు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు.

● పెంటపాడు : పట్టణంలోని విశ్వదుర్గేశ్వరి అమ్మవారిని హరితా దేవిగా అలంకరించారు. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో భక్తులు కలశాలతో నదీ జలాలను తీసుకువచ్చి అమ్మవారికి అభిషేకాలు చేశారు. దర్శిపర్రు పార్వతి బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. సర్పంచ్ కోలా శేషవేణి, ఉపసర్పంచ్ కోలా మార్కండేయులు పాల్గొన్నారు.

● అత్తిలి : ప్రసిద్ధి గాంచిన శ్రీవిజయ చాముండేశ్వరి దేవి అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కందుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహాగౌరిగా బాలాత్రిపుర సుందరిదేవి

తాడేపల్లిగూడెం రూరల్ : వీరంపాలెం బాలాత్రిపుర సుందరి ఆలయంలో అమ్మవారికి మహాగౌరి అలంకరణ చేశారు. ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖ కమిషనర్ వాణి మోహన్ అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపకులు గరిమెళ్ల వెంకట రమణ సిద్ధాంతి పర్యవేక్షించారు. ఆరుగొలను విజయదుర్గ అమ్మవారి ఆలయంలో భవాని మాలధారులు నిప్పులగుండం తొక్కి మొక్కులు తీర్చుకున్నారు. దుర్గాదేవి అలంకరణ చేశారు.



పెంటపాడులోని అమ్మవారి అభిషేకం కోసం నదీజలాలను తీసుకువెళ్తున్న భక్తులు



ఆరుగొలనులో నిప్పుల గుండం తొక్కుతున్న భవానీ భక్తులు

బాల్య వివాహాలతో పలు అనర్థాలు



ఆరవల్లిలో బాలిక దినోత్సవం సదస్సులో మాట్లాడుతున్న రాణి

అత్తిలి, అక్టోబరు 10 : బాల్యవివాహాలతో పలు అనర్థాలు కలుగుతాయని అంగన్‌వాడీ కార్యకర్త యు.రాణి అన్నారు. ఆరవల్లిలో జాతీయ బాలిక దినోత్స వం సందర్భంగా 252వ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికల వివాహానికి చట్టబద్ధమైన వయస్సు ఉండాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళ భద్రతకు, లైంగిక హింసకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కిశోర్ బాలికలు, ఆరోగ్య సిబ్బంది ధనలక్ష్మి, అంగన్‌వాడీ సిబ్బంది గుబ్బల విజయవాణి తదితరులు పాల్గొన్నారు.

● తాడేపల్లిగూడెం రూరల్ : బాలికలు బంగారు తల్లులని వారందరినీ కా పాడుకునే బాధ్యత మనమందరం తీసుకోవాలని ఐసీడీఎస్ పీవో స్వరూ పారాణి పేర్కొన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని కిషోర బాలి కలకు సమావేశం నిర్వహించారు. అనంతరం పట్టణంలో ర్యాలి నిర్వహించి మానవ హారంగా ఏర్పడారు. తాడేపల్లిగూడెం ప్రాజెక్టు అధికారి టీఎల్ సరస్వ తి, సూపర్‌వైజర్‌లు భవాణి, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మకు కలెక్టర్ పూజలు

భీమవరంటౌన్, అక్టోబరు 10 : దుర్గాదేవి అలంకరణలో ఉన్న మావుళ్లమ్మను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మేళ తాళాలతో, మంత్రోచ్చరణల మధ్య ఆలయ ఈవో నగేష్, ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జునశర్మ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకోగా పూజలు చేసి ఆశీర్వచనాలు అందించారు. దేవస్థానం తరపున ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ సుఖ, సంతోషా లతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నన్నట్లు తెలిపా రు. రిటైర్డ్ జేసీ పి.వెంకటరామిరెడ్డి దంపతులు మావుళ్లమ్మ వారిని దర్శించుకుని వేద పండితులచే ఆశీర్వచనాలు పొందారు. పంచారామ క్షేత్రమైన గునుపూడి సోమేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేయించుకున్నారు. దేవస్థానం తరపున ఈవో రామ కృష్ణంరాజు శేషవస్త్రాన్ని, ప్రసాదాన్ని అందించారు.

పేదవారిపై సేవా భావం కలిగి ఉండాలి



తణుకు, అక్టోబరు 10 : సమాజంలోని పేదవారిపట్ల ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు బొల్లాడ నాగరాజు అన్నారు. ఆయన కుమార్తె గాయిత్రి దేవి పుట్టిన రోజు సందర్భంగా గురువారం తణుకు పట్టణంలో ఉన్న యాచకులకు, డంపింగ్ యార్డ్‌లో కాగితాలు ఏరుకునే వాళ్లకు భోజనాలు, దుస్తులు అందజేశారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాసాబత్తుల అనుకుమార్, నాయకులు కె.శివ ప్రసాద్, కె.గిరి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ కార్యాలయాల్లో మొక్కలు పెంచుదాం

భీమవరంటౌన్, అక్టోబరు 10 : మొక్కలు నాటి పెంచడం ఇళ్లు, తోటల్లోనూ కాకుండా తపాల శాఖ కార్యాలయాల్లో సమృద్ధిగా పెంచేందుకు ప్రణాళిక చేశామని భీమవరం డివిజనల్ పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అల్లు సురేష్ తెలిపారు. శ్రీవిజ్ఞానవేదిక, తపాల శాఖ ఆధ్వర్యంలో భీమవరం పోస్టల్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. హెడ్ పోస్టు మాస్టర్ పి.రా జు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను పెంచాలన్నారు. నిర్వాహకుడు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ భీమవరం వారి సౌజన్యంతో పూల మొక్కలను తపాల శాఖ కార్యాలయంలో నాటామన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ రామబద్రిరాజు, మల్లేశ్వరరావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎంవీ రమణ, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

గణపవరం, అక్టోబరు 10: కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పని చేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వపు వైభవం తీసుకురావాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు పాతపాటి హరికుమార్‌రాజు పిలుపునిచ్చారు. పిప్పర పార్టీ కార్యాలయంలో గురువారం ముఖ్య నాయకులతో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా ఆదేశాల మేరకు త్వరలోనే నియోజకవర్గ సమన్వయ కర్తలను నియమిస్తామన్నారు. పదవులు ఎవరికి కేటాయించాలో చర్చించి ఆ పేర్లను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

లాటరీ ద్వారా మద్యం షాపుల కేటాయింపు

తాడేపల్లిగూడెం రూరల్, అక్టోబరు 9: మద్యం షాపుల టెండర్‌లు వేసేందుకు ప్రభుత్వం గడువు పెంచిందని ఈ అవకాశం అంతా సద్వినియోగం చేసుకోవాలని ఎక్సైజ్ సీఐ కళ్యాణ్ చక్రవర్తి గురువారం అన్నారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం పరిధిలోని 36 మద్యం షాపులకు 931 దరఖా స్తులు వచ్చాయన్నారు. ఈ నెల 12, 13 తేదీల్లో దరఖాస్తుల పరిశీలన అనంతరం 14న భీమవరం నిర్మలా ఫంక్షన్ హాలులో లాటరీ దార్వా మద్యం షాపులను కేటాయిస్తామని వెల్లడించారు.

అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు



తాడేపల్లిగూడెం రూరల్, అక్టోబరు 9: తాడేపల్లిగూడెం ప్రాజెక్టు పరిధిలోని ఐసీడీఎస్ అం గన్‌వాడీ పోస్టుల భర్తీకి గురువారం ఆర్డీవో భవాణి శంకరి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రాజెక్టు పరిధిలోని రెండు అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు ఎనిమిది మంది, ఆరు అంగన్ వాడీ సహాయ పోస్టులకు 15 మంది దరఖాస్తు చేసుకోగా వారికి ఐసీడీఎస్ పీవో సుజాతారాణి ఇంటర్వ్యూలు నిర్వహించారు.

ధరల తగ్గింపునకు ప్రభుత్వం చర్యలు




ఆకివీడు రైతు బజారులో కొనుగోలుదారులకు ఆయిల్ ప్యాకెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు

ఆకివీడు, అక్టోబరు 10 :సామాన్యులకు నిత్యావసర సరుకులను తక్కువ ధరలకు అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు అన్నారు. అయి-భీమవరం టర్నింగ్ సమీపంలోని స్థానిక గాయత్రి కళాశాల ఎదురుగా ఏర్పాటు చేసిన రైతు బజారును గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతుబజారులో పామాయి ల్, కందిపప్పు, కూరగాయలు ఉల్లిపాయలు, టమాటాలు తదితర సరుకులు తక్కువ ధరలకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో డీఎస్‌వో సరోజనమ్మ, సివిల్ సప్లయి డీఎం శివరామ ప్రసాద్, తహసీల్దార్ నందూరి వెంకటేశ్వరరావు, డీటీ ఎం.మహేష్, రేషన్ డీలర్లు, టీడీపీ మండల-పట్టణ అధ్యక్షులు మోటుపల్లి రామవర ప్రసాద్, బొల్లా వెంకట్రావు, టీడీపీ నాయకుడు గొట్టుముక్కల వెంకట సత్యనారాయణరాజు, బచ్చు సరళాకుమారి తదితరులు ఉన్నారు.

పట్టణాభివృద్ధి ప్రజలందరూ సహకరించాలి

నగర పంచాయతీ అభివృద్ధికి ప్రజానీకం సహకరిస్తే సుందరవందనంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణరాజు అన్నారు. గురువారం స్థానిక దొరగారి చెరువు, అయి-భీమవరం రోడ్ కూడలి, ఏఎంసీ కార్యాలయం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఏపీ అర్బన్ బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనరీ కార్పొరేషన్ నిధులతో దొరగారి చెరువు చుట్టూ వాకింక్ ట్రాక్ తదితర చర్యలు చేపట్టామన్నారు. చెరువు చుట్టూ ఉన్న టాక్సీస్టాండ్ పాకలు తొలగించాలన్నారు. అయి-భీమవరం రోడ్ కూడలిలో సర్కిల్ ఏర్పాటు చేస్తే కొంత మేర ట్రాఫిక్ నియంత్రించవచ్చన్నారు.



భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 32.0 - కనిష్ఠం : 26.0
తణుకు : 32.0 - 26.0



గునుపూడి సోమేశ్వరస్వామి ఆలయంలో పార్వతీదేవికి దుర్గమ్మ అలంకరణ

దుర్గామాతా నమోస్తుతే

దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా దుర్గాష్టమి సందర్భంగా అమ్మవార్లు కనకదుర్గ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. జిల్లాలోని అనేక అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు. భీమవరం మావుళ్ళమ్మ, గునుపూడిలోని సోమేశ్వరస్వామి ఆలయంలో పార్వతీదేవి, భీమేశ్వర స్వామి ఆలయంలోని మహిషాసుర మర్దిని అమ్మవారిని కనకదుర్గగా అలంకరించారు. పెనుగొండలోని కన్యకాపరమేశ్వరి, పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని దుర్గామాతగా అలంకరించారు.

మద్యం దరఖాస్తుల కిక్కు



● పోటీ పడుతున్న వ్యాపారులు ● అంచనాలకు మించి దరఖాస్తులు ● నేటితో గడువు ముగింపు

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

ప్రైవేట్ మద్యం షాపుల విషయంలో అధికారుల అంచనాలకు తగ్గట్టుగా స్పందన లభించింది. చివరి రోజుల్లో వ్యాపారులు అత్యధికంగా దరఖాస్తులు వేశారు. నేతలు సైతం ఒకింత వెనక్కి తగ్గారు. జిల్లాలోని ఒక్క నియోజకవర్గంలోనే వ్యాపారులు కాస్త వెనుకంజ వేస్తున్నారు. ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే వత్తిడి వల్ల దరఖాస్తులు అంతగా రాలేదు. ఇదే విషయం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక వెళ్లింది. సొంత పెట్టుబడితో వ్యాపారం చేసే మద్యం షాపుల జోలికి వెళ్లవద్దంటూ ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చాయి. జిల్లాలో ఎమ్మెల్యేలు మద్యం షాపుల్లో వేలు పెట్టని కారణంగా కొన్ని నియోజకవర్గాల్లో భారీగా స్పందించారు. దీంతో భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు నియోజకవర్గలల్లో అత్యధికంగా దరఖాస్తులు నమోదు అయ్యాయి.

ఒకే ఒక్కడు

జిల్లాలో బార్లు, మద్యంలో ఆరితేరిన ఒక వ్యాపారి ఏకంగా 300 దరఖాస్తులు చేసుకునేందుకు డీడీలు తీశాడు. ఇప్పటే 200 దరఖాస్తులు చేశారు. భీమవరం ప్రాంతానికి చెందిన సదరు వ్యాపారి అందరి దృష్టిని ఆకర్షించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో మద్యం వ్యాపారంపై ఆసక్తి చూపుతున్నారు. సొమ్ములు పోగు చేసుకుని దరఖాస్తులుచేసుకుంటున్నారు. ఒక్కక్కొ దరఖాస్తుకు రెండు లక్షలు డిపాజిట్ చెయ్యాలని ప్రభుత్వం నిబంధన విధించింది. దీనిపై సిండికేట్లు, వ్యాపారుల కన్ను పడింది. అత్యధిక దరఖాస్తులు వేసుకుని షాపులు దక్కించుకోవాలని చూస్తున్నారు.

అమ్మకాల్లో పెరుగుదల

ఇటీవల మద్యం అమ్మకాలు పెరిగాయి. ప్రభుత్వ షాపుల్లో ప్రతిరోజు గరిష్ఠంగా రూ.1.50 లక్షల విలువైన మద్యం అమ్ముడుపోతున్నది. నాసిరకం మద్యం వల్ల కాస్తఅమ్మకాలు తగ్గాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రైవేట్ మద్యం షాపుల్లో బ్రాండెడ్ రకాలను విక్రయించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మరో వైపు ధరలు కూడా తగ్గిస్తున్నారు. దీనివల్ల మద్యం వినియోగం పెరిగే అవకాశం ఉంది. ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకునే వరవడికి చెక్ పడనుంది. వైసీపీ హయాంలో ఆపార్టీ నాయకత్వం అండదండలతోనే ఇతర రాష్ట్రాల నుంచి మద్యం దిగుమతి చేసుకుని విక్రయించిన సందర్భాలు ఉన్నాయి. అక్రమ అమ్మకాలను అరికట్టడంలో అధికారులు తంటాలు పడాల్సి వచ్చింది. అయినా ఫలితం కనిపించలేదు. తాజాగా ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులు తగ్గిపోయాయి. స్థానిక విక్రయాలు పెరిగాయి. భవిష్యత్‌లో బ్రాండెడ్ విక్రయాలు జరిగితే అక్రమ మద్యానికి తెర పడనుంది. ఇదే అంచనాతో మద్యం వ్యాపాలు షాపులను దక్కించుకునేందుకు తహతహలాడుతున్నారు. సొమ్ములు వెదజల్లి దరఖాస్తులు వెదజల్లుతున్నారు. ప్రజాప్రతినిధుల ఆశీస్సులు తీసుకుంటున్నారు. మొత్తం మీద దరఖాస్తుల సంఖ్యపెరగటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

4,495 దరఖాస్తులు

భీమవరం క్రైం, అక్టోబరు 10 : పశ్చిమ గోదావరి జిల్లాలో మద్యం దుకాణాలకు దరఖాస్తుల వేగం కొంత తగ్గింది. మొత్తం జిల్లాలో 175 దుకాణాలకు గాను ఇప్పటికి 4495 దరఖాస్తులు అందాయి. సుమారు రూ.90 కోట్ల ఆదాయం వచ్చినట్టుగా అధికారులు వెల్లడించారు. అయితే గురువారం అష్టమి కారణంగా దరఖాస్తుదారులు కొంత వెనక్కి తగ్గారని భావన వెల్లడవుతున్నది. ఏలూరు జిల్లాలో 144 మద్యం షాపులకు 4275 దరఖాస్తులు వచ్చాయి.

నేటితో గడువు ముగింపు

మద్యం దరఖాస్తులకు శుక్రవారంతో గడువు ముగియనుంది. చివరి రోజు భారీగా దరఖాస్తులు వస్తాయని ఆశిస్తున్నారు. ఇప్పటికే అధికారులు అను కున్న అంచనాలకు దరఖాస్తులు మించిపోయాయి. ఏలూరు, పశ్చిమ నుంచి అధిక ఆదాయం లభించింది.

లక్కెవరికో..

అత్తిలి: రాష్ట్ర ప్రభుత్వ మద్యం పాలసీ వ్యాపారుల్లో కిక్కు పెంచింది. లాటరీలో ఒక్క మద్యం దుకాణం దక్కినా చాలనే భావనతో మద్యం టెండర్ల దరఖాస్తులకు క్యూ కడుతున్నారు. ఈ అవకాశం దక్కించుకోవడానికి రాజకీయ నాయకుల నుంచి దళారులు వరకు ఎత్తుకు పైఎత్తులు వేస్తూ లాటరీ విధానం కోసం ఎదురు చూస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు అవకాశం ఉండడంతో కొందరు ధైర్యంగా గోప్యంగా దరఖాస్తు చేశారు. ఏ దుకాణానికి ఎవరు దాఖలు చేశారనే విషయం తెలుసుకునే విధానం లేకపోవడంతో నేతలు, వ్యాపారులు ఆసక్తిగా ఇతరుల ద్వారా ఆరా తీస్తున్నారు. అయిదేళ్ళ తరువాత అమల్లోకి వచ్చిన నూతన మద్యం పాలసీ వ్యాపారుల్లో కిక్కు పెంచింది. కొందరైతే మద్యం దుకాణం ఉండడం స్టేటస్‌గా భావిస్తున్నారు.



భీమవరంలో నిత్యావసర సరుకులు అందిస్తున్న కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే రామాంజనేయులు

అధిక ధరల నియంత్రణకు

చౌక దుకాణాల ఏర్పాటు

భీమవరంటౌన్, అక్టోబరు 10 :బహిరంగ మార్కెట్లో నిత్యావసర ధరలు మండిపోతున్న నేపథ్యంలో గురువారం భీమవరంలోని ఫ్లైఓవర్ వద్ద మునిసిపల్ కాంప్లెక్స్‌లో ప్రభుత్వ చౌక ధరల దుకాణం ప్రారంభమైంది. టమాటా, వంట నూనెలు, ఉల్లిపాయల అమ్మకాలకు ఏర్పాటు చేసిన కౌంటర్‌ను కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీ ధరలకు జిల్లాలోని రైతు బజార్‌ల ద్వారా నిత్యావసర వస్తువుల అమ్మకాలను ప్రారంభించినట్లు తెలిపారు. కిలో టమాట రూ.50, ఉల్లిపాయలు కర్నూల్ రకం కిలో రూ.32, మహారాష్ట్ర రకం కిలో రూ.47, పామాయిల్ 800 గ్రాములు ప్యాకెట్ రూ.119, సన్‌ఫ్లవర్ 910గ్రాములు ప్యాకెట్ రూ.127 చొప్పున అమ్మకాలు చేస్తున్నట్లు వివరించారు. వినియోగదారులు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు తీసుకువచ్చి ఒక్కొక్క కిలో చొప్పున నిర్ణీత ధర చెల్లించి పొందవచ్చునని తెలిపారు.

పల్లెలకు.. ఏం చేశారు..?

● వైసీపీ హయాంలో గ్రామాలపై నిర్లక్ష్యం ● రహదారులు ఛిద్రం ● తాగునీరు కొనుక్కోవలసిందే..
● అక్కరకు రాని ప్రభుత్వ భవనాలు ● అందని ఆర్థిక సంఘం నిధులు



కొత్తపూసలమర్రులో ఫిల్టర్ బెడ్‌కు మరమ్మతులు చేయకపోవడంతో పసరు పట్టిన నీరు

భీమవరం ఎడ్యుకేషన్, అక్టోబరు 10 : పల్లెలను వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం చేయడంతో పదేళ్ళ వెనక్కు వెళ్ళాయి. అక్కరకు రాని భవనాలు కట్టించి అత్యవసరమైన పనులు నిలిపివేసింది. దీనితో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయి. గ్రామాల్లో సమస్యలు తాండవిస్తున్నాయి. వర్షాకాలంలో రహదారుల బురదమయంగా తయారయ్యాయి. మురుగునీరు నిల్వలతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. తాగు నీటికొచ్చేసరికి స్వచ్ఛత కరువైన నీరుగా మారింది. కూటమి ప్రభుత్వమైనా గ్రామాలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సచివాలయాలకు ఎన్ఆర్‌జీఎస్ నిధుల మళ్ళింపు

గ్రామాలలో గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టి సచివాలయ భవనాలు ఏర్పాటు పైనే దృష్టి పెట్టింది. 409 గ్రామాలలో 403 సచివాలయ భవనాల నిర్మాణానికి ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.150 కోట్లుపైగా ఖర్చుపెట్టింది. పంచాయతీ భవనాలు ఉన్నా వాటిని మరుగున పెట్టి నూతన భవనాలు నిర్మించింది. చివరికి గ్రామాల్లో రహదారులు వేయకపోవడంతో అస్తవ్యస్తంగా మారియి. ఇప్పుడు ఆ రహదారులపై వర్షపునీరు నిలిచి వాటిపై ప్రయాణం నరకంగా మారింది.

సాగులేని గ్రామాల్లో ఆర్‌బీకేలు

అనేక గ్రామాల్లో పశువులు లేని చోట సచివాలయ వెటర్నరీ అధికారి, వ్యవసాయం లేనిచోట ఆర్‌బీకే కేంద్రాలు ఏర్పాటు చేశారు. దీంతో అవసరం లేని సిబ్బందిని గ్రామాలలో అందుబాటులో ఉంచారు. 4200 మంది సచివాలయ సిబ్బందికి జీతాలు నిమిత్తం నెలకు రూ.14 కోట్లకు పైగా ఖర్చు పెట్టారు. అయితే రైతులకు కావాల్సిన నిధులు కాని సబ్సిడీ సహకారం ఆక్వా, వ్యవసాయ, పశువులు ఇలా వేటికి అందించలేదు. సాగులకు ప్రోత్సాహం లేకపోవడంతో రైతుల్లో నిరుత్సాహమే మిగిలింది.

తాగునీరు కొనుక్కోవాల్సిందే..

అనేక గ్రామాల్లో ఐదేళ్ళుగా మంచినీటి పథకాలపై దృష్టి పెట్టకపోవడంతో స్వచ్ఛతలేని నీరు అందించే వాటిగా అవి మారాయి. ప్రతీ గ్రామంలోను మంచినీటి ఇబ్బందులే. 15వ ఆర్థిక సంఘం నిధులు అందుబాటులో లేకుండా చేయడం వలన ఫిల్టర్ బెడ్‌లు మరమ్మతులు చేయించలేకపోయారు. ప్రజలు కొనుగోలు నీటిపై ఆధారపడ్డారు.

రహదారులు, డ్రెయిన్లు ఛిద్రం

గ్రామాలలో రహదారుల అభివృద్ధి కుంటుపడింది. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఇతర వాటికి ఉపయోగించడంతో ఐదేళ్ళలో కొన్ని గ్రామాలలో ఒక్క రహదారి కూడా సీసీ రహదారిగా మారలేదు. 15వ ఆర్థిక సంఘం నిధులైనా ఏడాదికి రూ.10 లక్షలు వస్తాయనుకున్నా పాలక వర్గానికి అవి అందుబాటులో లేకుండా చేయడంతో వాటితోను రహదారి వేయలేకపోయారు. దీనితో రహదారులు, డ్రెయిన్లు ఛిద్రంగా మారాయి. వీటిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



భీమవరం మండలం దెయ్యాలతిప్పలో సుమారు రెండు వేల జనాభా ఉన్నది. గ్రామంలో సచివాలయం భవనం, రైతు భరోసా భవనం మరోశాఖకు చెందిన భవనాలను ఎంతో పెద్దగా నిర్మించారు. లక్షల రూపాయలు భవనాలకు పెట్టారు. రహదారుల ఏర్పాటుపై దృష్టి పెట్టలేదు. వర్షం వస్తే రోడ్లపై నడవలేని దుస్థితి ఏర్పడింది. మురుగునీరు రోడ్డుపైకి వచ్చి చేరుతున్నది. తాగునీటి సమస్య అధికంగా ఉన్నది.

స్టాంపుల కొరత

ఇబ్బందులు పడుతున్న కక్షిదారులు



ఆచంట, అక్టోబరు 10: గత ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్‌కు సంబంధించి పాత స్టాంపుల స్థానంలో ఈ-స్టాంప్‌లను తీసుకువచ్చింది. ఈ స్టాంపులు చూసి అనేక మంది కక్షిదారులు స్టాంపుల నాణ్యత సరిగ్గా లేదని అప్పట్లోనే వ్యతిరేకించారు. అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం ఈ స్టాంపులనే కొనసాగించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మరలా పాత స్టాంపులను ముద్రించి అందుబాటులోకి తీసుకువస్తామని ఈ స్టాంపులను రద్దు చేస్తామని ఇప్పటికే చెప్పడం జరిగింది. ప్రస్తుతానికి ఇంకా పాత స్టాంపులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి రాలేదు. ఇంకా ఈ- స్టాంపులు ద్వారానే రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయి. అయితే ఆచంటలో పది రోజుల నుంచి ఈ-స్టాంపులు కూడా అందుబాటులో లేవు. దీని కారణంగా రిజిస్ట్రేషన్ చేసేందుకు కక్షిదారులు ఈ-స్టాంపులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. పోడూరు, పెనుగొండ వంటి ప్రాంతాలకు వెళ్ళి ఈ-స్టాంప్‌లను కొనుగోలు చేసుకుని తెచ్చుకుంటున్నారు. దీని కారణంగా అనేక మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి పాత స్టాంపులు వచ్చే వరకు ఈ-స్టాంపులు అందుబాటులో ఉంచాలని పలువురు కోరుతున్నారు.

ఏపీఐఐసీ చైర్మన్ రామరాజుకు సత్కారం

పెనుమంట్ర, అక్టోబరు 10 : ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు తదితరులు మంగళగిరిలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి సత్కరించారు. అనంతరం ఆయనతో పాటుగా నరసాపురం డివిజన్ అధ్యక్షుడు కె.సత్తిబాబు, కొవ్వూరు డివిజన్ అధ్యక్షుడు ఏజర్ల ప్రభాకర్ సీసీఎల్ఏ కార్యాలయంలో వీఆర్వోలకు సంబంధించి పలు సమస్యలను సీసీఎల్ఏ జి.విజయలక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించారు.


రామరాజును సత్కరించిన సంఘం నాయకులు

అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలి

నరసాపురం, అక్టోబరు 10 : డివిజన్ పరిధిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డివిజన్ కార్యాలయంలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకుమార్‌ను కలసి వినతిపత్రం అందించారు. దీర్ఘకాలంగా పని చేస్తున్న తమకు నేరుగా సంస్థ నుంచి జీతాల చెల్లించాలని, హెల్త్ సౌకర్యం, కారుణ్య నియామకాలు, జీతాల పెంపు వంటి పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వీటిపై స్పందించిన ఈఈ వీటిని సంస్థ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నాయకులు గోపాల్, లీలా కృష్ణ, నానాజీ, కృష్ణ, శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 10 : బ్యాంక్‌ల ద్వారా రుణాలు తీసుకున్న ఖాతాదారులు సద్వినియోగం చేసుకుని, సకాలంలో రుణాలు చెల్లించి మరింత మందికి రుణ సౌకర్యం కల్పించేలా తోడ్పడాలని ఎస్‌బీఐ డివిజనల్ మేనేజరు గురవయ్య శెట్టి అన్నారు. స్థానిక ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచిలో గురువారం వినియోగదారుల సదస్సు ఎస్‌బీఐ స్థానిక మేనేజర్ చంద్రకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తమ బ్యాంక్ ద్వారా వాహన, గృహాలు, పరిశ్రమలు, విద్య, విదేశీ విద్య వంటి పలు పథకాలకు వ్యవసాయ, వ్యక్తిగత రుణాలకు, స్వల్ప వడ్డీతో రుణాలు అందిస్తామ న్నారు. అనంతరం రీజనల్ చీఫ్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడారు. దసరా పండుగ సందర్భంగా సిబ్బందితో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రిజనల్ మేనేజర్లు ఎ.ఐన్‌స్టీన్, రీజనల్ కార్యదర్శి రామకృష్ణ, మార్కెట్ బ్రాంచి మేనేజర్ శ్రావణ్, పూలపల్లి బ్రాంచి మేనేజర్ సత్యనా రాయణ, సిబ్బంది, పాల్గొన్నారు.

మాచేనమ్మ ఆలయంలో భవానీల భజన

ఆచంట, అక్టోబరు10: పెద మల్లం మాచే నమ్మ ఆలయం వద్ద బుధవారం రాత్రి భవానీ భక్తులు భజన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా అమ్మవారితో కూడిన మండ పాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. భక్తులు పూజా కార్యక్రమాన్ని తిలకించారు.


పెనుగొండ వాసవీ శాంతి ధామ్‌లో దుర్గాదేవిగా కన్యకాపరమేశ్వరి అమ్మవారు


దుర్గాదేవి అలంకరణలో పెదమల్లం మాచేనమ్మ


క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో దుర్గాదేవి అలంకరణలో పార్వతీదేవి


వస్త్రాలను ఆలయ అధికారులకు సమర్పిస్తున్న సర్పంచ్ నక్కా శ్యామలా సోని శాస్త్రి దంపతులు

జై దుర్గమ్మ

ఎనిమిదో రోజు కొనసాగిన శరన్నవరాత్రి ఉత్సవాలు

ఆచంట/పెనుగొండ, అక్టోబరు10: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు గురువారం పెదమల్లం మాచేనమ్మ, ఆచంట పార్వతి అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. పెనుగొండ మండలం పెనుగొండ క్షేత్రంలోని మహిషాసురమర్ధని అమ్మవారు దుర్గాదేవిగా, పెనుగొండ శ్రీవాసవి ధామ్‌లో వున్న కన్యకాపరమేశ్వ అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవార్ల ఉభయులకు వస్త్రాలను పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామలా సోని, వేద వ్యాస శాస్త్రి దంపతులు అందించి పూజలు చేశారు.

● పాలకొల్లు అర్బన్ : పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. చిన్నగోపురం వీధిలోని కల్యాణ మండపంలో అమ్మవారిని నవ దుర్గలుగా ఆలంకరించారు. మహిళలు కుంకుమ పూజలు, లలితా సహస్ర నామ పారాయణం చేశారు. వాసవీ సంఘ సభ్యులు పాల్గొన్నారు. 24వ వార్డులోని శంభేశ్వర స్వామివారి ఆల యంలో రత్నామాంబ దేవిని అలంకరించి పూజలు చేశారు.

● మొగల్తూరు : మొగల్తూరు మండలం లోని పలు గ్రామా ల్లో ఏర్పాటు చేసిన అమ్మ వార్లను దుర్గా దేవి అలంకరణలో దర్శనమి చ్చారు. ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారికి వెంప గ్రామానికి చెందిన వేగేశ్న శ్రీహరి రాజు సింధూజ దంపతులు చండీ హోమం నిర్వహించారు. మొగల్తూరు భవానీ కాలనీలో దుర్గమ్మకు ఊయల సేవ నిర్వహించారు.

'కాంగ్రెస్' పూర్వ వైభవానికి కృషి చేయాలి

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 10 : కాంగ్రెస్ పార్టీకి దేశంలోనూ, రాష్ట్రంలోనూ పూర్వవైభం తీసుకురావడానికి ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు పాతపటి హరికుమార్‌రాజు సూచించారు. పార్టీ కార్యాలయంలో గురువారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయనతో పాటు పార్లమెంట్ ఇన్‌చార్జి నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్యకర్తల అండే పార్టీకి ముఖ్యమని, ప్రతీ కార్యకర్త ఉత్సాహంతో పనిచేయాలన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు యడ్ల శివాజీ, నియోజకవర్గ ఇన్‌చార్జి కె.అర్జునరావు, నాయకులు వర్దనపు కాసు, యలమర్తి మోహనరావు, ముడకల గోపాలకృష్ణ, డాక్టర్ వై.నామగిరి, షేక్ మదీనా బాషా, కొరగింజల హరికిరణ్, గోడి మోహనరావు, బి.భానుప్రకాష్, రుంకాని శ్రీనివాసరావు, కట్టా గోపాలకృష్ణ, కె.ప్రభుదాసు పాల్గొన్నారు.

సాయిబాబాకు విభూతి అభిషేకం

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 10 : స్థానిక 24వ వార్డులో గల షిరిడి సాయిబాబాకు దసరా ఉత్సవాలు సందర్భంగా గురువారం భక్తులు మండ శ్రీనివాసరావు, చంద్రకళ దంపతులు ఐదు కిలోల విభూతి అభిషేకం నిర్వహించారు. ప్రతీ ఏడాది ఈవిధంగా బాబుకు అభిషేకం చేస్తామని శ్రీనివాసరావు తెలిపారు. పంచ హారతులు ఇచ్చి, భక్తులకు ప్రసాద వితరణ గావించారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలి

నరసాపురం, అక్టోబరు 10 : ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలని ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ సెట్టి గురవయ్య ఆదేశించారు. గురువారం బ్యాంక్ కార్యాలయంలో లోన్ మేళాను ప్రారంభించి మాట్లాడారు. ఖాతాదారులకు తక్కువ వడ్డీ, తక్కువ ప్రాసెసింగ్ ఫీజులతో కారు. హోమ్ లోన్స్‌ను అందిస్తున్న ఘనత ఎస్‌బీఐకు ఉందన్నారు. బ్యాంకు ఇచ్చే రుణాలను ఖాతాదారులకు అవగాహన కల్పించాలన్నారు. చీఫ్ మేనేజర్ రాము పాల్గొన్నారు.

రోగులకు వైద్య సేవలందించాలి

నరసాపురం, అక్టోబరు 10 : ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలందించాలని ఆర్డీవో దాసిరాజు ఆదేశించారు. గురువారం ఆయనను ఏరియా ఆస్పత్రి వైద్యులు కలిశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని పరిస్థితులతను ఆయనకు వివరించారు. మందులు, ఓపీ, సిబ్బంది తదితర విషయాలను ఆయన ఆరా తీశారు. త్వరలో ఆస్పత్రిని సందర్శిస్తానన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రిని సూపరింటెండెంట్ డాక్టర్ సుప్రజ, రామకృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.